ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్టార్టప్ ఇండియా కార్యక్రమం దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు.

2. ప్రజలందరికీ అధునాతన ఆరోగ్య సంరక్షణనందిస్తూ వికసిత్ భారత్ దిశగా దేశం పురోగమిస్తోందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

3. ప్రపంచంలోనే అత్యంత బలమైన సాయుధ దళాలలో ఒకటిగా 2047 నాటికి మారేందుకు స్పష్టమైన కార్యాచరణ చేబట్టినట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

4. నవీ ముంబైలో నిన్న జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్లో యుపి వారియర్స్ - ముంబై ఇండియన్స్ పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## PM - STARTUP INDIA

స్టార్టప్ ఇండియా కార్యక్రమం దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగే ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో దేశంలోని శక్తివంతమైన అంకుర సంస్థల సభ్యులతో ప్రధానమంత్రి సంభాషిస్తారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన అంకుర సంస్థల ప్రతినిధులు తమ వ్యవస్థాపక ప్రయాణ అనుభవాలను పంచుకుంటారు. ఆవిష్కరణలు , వ్యవస్థాపకత, పెట్టుబడి ఆధారిత అభివృద్ధిని మెరుగుపరిచేందుకు నరేంద్ర మోదీ 2016లో జనవరి 16న స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని యువతను ఉద్యోగార్థుల నుంచి ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడం దీని ముఖ్య ఉద్దేశం. గత దశాబ్ద కాలంలో , దేశ ఆర్థిక ఆవిష్కరణ

నిర్మాణంలో స్టార్టప్ ఇండియా ఒక మూల స్తంభంగా ఆవిర్భవించింది.

**NSD**

**PM-NEW TRAINS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు పలు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. వీటిలో హౌరా , పశ్చిమ బెంగాల్, అస్సాంలోని కామాఖ్యలను కలుపుతూ కొత్తగా రూపొందించిన వందే భారత్ స్లీపర్ ఎక్స్ ప్రెస్ కూడా ఉంది. ఇతర రైళ్లలో న్యూ జల్పాయిగురి-నాగర్‌కోయిల్ , న్యూ జల్పాయిగురి-తిరుచిరాపల్లి, అలీపుర్ దూర్- SMBT బెంగళూరు, అలీపుర్ దూర్-ముంబై (పన్వెల్) అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ లతో పాటు , రాధికాపూర్-SMBT బెంగళూరు, బాలూర్ ఘాట్ - SMBT బెంగళూరు మెయిల్ ఎక్స్ ప్రెస్ లు ఉన్నాయి. ఇది పశ్చిమ బెంగాల్ , అస్సాం, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ల మధ్య ప్రయాణీకుల అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. కాగా , ఎల్లుండి హౌరా-ఆనంద్ విహార్ టెర్మినల్ అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

**NSD**

**EVE. PUNJAB PRESIDENT**

విద్యాభ్యాసం కేవలం జీవనోపాధి కోసం మాత్రమే కాదని , సమాజానికి, దేశానికి సేవ చేసే సాధనమని విద్యార్థులు గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పంజాబ్ పర్యటనలో భాగంగా నిన్న అమృత్‌సర్ లోని గురు నానక్ దేవ్ విశ్వవిద్యాలయ 50వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగించారు. ఏ రంగంలో నైనా పురోగతి సాధించడానికి నేర్చుకోవాలనే తపన, నైతిక విలువలకు కట్టుబడి ఉండటం వంటి లక్షణాలపై దృష్టి పెట్టాలని రాష్ట్రపతి విద్యార్థులను కోరారు.

**S/B – DROUPADI MURMU**

**NSD**

**VP TN VISIT**

పౌరులందరికీ అధునాతన ఆరోగ్య సంరక్షణను అందిస్తూ వికసిత్ భారత్ దిశగా దేశం పురోగమిస్తోందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. నిన్న కోయంబత్తూర్ లోని కోవై వైద్య కేంద్రం , ఆసుపత్రిలో కొత్త వైద్య సౌకర్యాలను ప్రారంభించిన సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... ప్రధానమంత్రి మోదీ తెచ్చిన ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు , ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల ఏర్పాటు , వైద్య విద్యను అభ్యసించాలను కునే సాధారణ విద్యార్థుల కలను నిజం చేశాయని అన్నారు. 2014కు ముందు ఆరోగ్య రంగానికి 37 వేల కోట్ల రూపాయలు కేటాయించగా, ఇప్పుడు ఆ కేటాయింపు 98 వేల కోట్ల రూపాయలకు పెరిగిందని ఉప రాష్ట్రపతి చెప్పారు.

**NSD**

## MANOHAR LAL-ELECTRICITY SUMMIT

దేశంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత పదకొండేళ్లలో రెట్టింపుకు పైగా పెరిగిందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. 2014లో 249 గిగావాట్ల నుంచి 2025 నాటికి 510 గిగావాట్లకు చేరిందని తెలిపారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన భారత విద్యుత్ శిఖరాగ్ర సదస్సు 2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశం ఇంధన రంగంలో విశ్వసనీయత , అందుబాటు స్థితిస్థాపకతతో కూడిన ఒక కొత్త శకంలోకి ప్రవేశించిందని అన్నారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారు, వినియోగదారుగా ఉందని మంత్రి తెలిపారు.

**NSD**

## RAJNATH RAJASTHAN

భద్రతా దళాలను ఆధునీకరించేందుకు అనేక సంస్కరణలు అమలు చేశామని , ఒక పెద్ద సంస్థలో ఇలాంటి మార్పులు సవాలుతో కూడుకున్నపైనా , చాలా అవసరమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే అత్యంత బలమైన సాయుధ దళాలలో ఒకటిగా మారేందుకు స్పష్టమైన కార్యాచరణ చేపట్టినట్లు మంత్రి చెప్పారు. జైపూర్‌లోని

సవాయి మాన్సింగ్ స్టేడియంలో నిన్న జరిగిన శౌర్య దివస్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. భారత సైన్యం దేశానికి చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆధునికత , సమన్వయం, సాంకేతికతలు సాయుధ దళాలకు అవసరమని ఉద్ఘాటించారు.

బైట్ … రాజ్ నాథ్ సింగ్

**NSD**

**IMF - INDIA GLOBAL ECONOMY**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒక ప్రధాన అభివృద్ధి సాధనమని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ పేర్కొంది. మూడవ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి అంచనాల కన్నా బలంగా ఉందని తెలిపింది. IMF కమ్యూనికేషన్స్ విభాగం డైరెక్టర్ జూలీ కోజాక్ నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ… భారత్ బలమైన దేశీయ వినియోగంతో వేగంగా వృద్ధి చెందుతోందని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారతదేశ వృద్ధిని 6.6 శాతంగా IMF అంచనా వేసిందని తెలిపారు. ఇటీవలి మెరుగైన పనితీరుతో , తన అంచనాను IMF అప్‌గ్రేడ్ చేసే అవకాశాలను భారత్ పెంచుతుందని జూలీ కోజాక్ అన్నారు.

**NSD**

**INDIA- ISRAEL DECLARATION**

మత్స్య, ఆక్వాకల్చర్ రంగాలలో సహకారాన్ని మరింత పటిష్టం చేసేందుకు భారత్-ఇజ్రాయెల్ లు నిన్న ఒక ఉమ్మడి మంత్రిత్వ ప్రకటనపై సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్‌లో జరిగిన సముద్ర ఆహార భద్రత 2026 రెండవ ప్రపంచ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఈ సంతకాలు జరిగాయి. అధునాతన ఆక్వాకల్చర్ సాంకేతికతల్లో ఉమ్మడి పరిశోధన , అభివృద్ధి, బాధ్యతాయుత ఫిషింగ్ పద్ధతులు , సామర్థ్య నిర్మాణంపై ఈ ప్రకటన దృష్టి సారించిందని మత్స్య, పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**TRAVEL ADVISORY – ISRAEL**

ఇజ్రాయెల్ లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా , భారత పౌరులు ఇజ్రాయెల్ కు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సూచించింది. ప్రస్తుతం ఆ దేశంలో ఉన్న భారత పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని , ఇజ్రాయెల్ అధికారులు, హోమ్ ఫ్రంట్ కమాండ్ జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలు, ప్రోటోకాల్ లను ఖచ్చితంగా పాటించాలని సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో తమ హెల్ప్ లైన్ నంబర్లు + 972-54-7520711 లేదా + 972-54-3278392 నంబర్లకు ఫోన్ చేయవచ్చని భారత రాయబార సంస్థ తెలిపింది.

**NSD**

**CRICKET – WPL**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో , నిన్న నవీ ముంబైలోని D Y పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన మ్యాచ్‌లో యుపి వారియర్స్ - ముంబై ఇండియన్స్ పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. యుపి వారియర్స్ 11 పరుగులు , 7 వికెట్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేధించింది. యుపి వారియర్స్ తరపున హర్లీన్ డియోల్ 39 బంతుల్లో 64 పరుగులు చేసి , ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. ముంబై ఇండియన్స్ తరపున నాట్ స్కైవర్ బ్రంట్ 43 బంతుల్లో 65 పరుగులు చేశారు. కాగా, ఈరోజు జరిగే మ్యాచ్‌లో, గుజరాత్ జెయింట్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**EVE IMD-WEATHER**

హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో రాబోయే రెండు నుంచి మూడు రోజుల వరకు అతి దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆ రాష్ట్రాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అస్సాం , మేఘాలయ, బీహార్,

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాక్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈ నెల 19 వరకు దట్టమైన పొగమంచు ఏర్పడుతుందని తెలిపింది.

**NSD**

**SHUKLA MP-I 16.01.2026**

**PM - STARTUP INDIA**

Prime Minister Narendra Modi will participate in a programme marking a decade of the Startup India initiative at Bharat Mandapam in New Delhi today. During the programme, the Prime Minister will interact with members of India's vibrant startup ecosystem. Select startup representatives will also share insights from their entrepreneurial journey. A report:

**(V/C-SAKLEN-GNR MAIL)**

***Startup India was launched on 16 January 2016 by Prime Minister Narendra Modi as a transformative national programme to nurture innovation, promote entrepreneurship and enable investment-driven growth. The objective of this initiative is to make India a nation of job creators rather than job seekers. Over the past decade, Startup India has emerged as a cornerstone of India's economic and innovation architecture. It has strengthened institutional mechanisms, expanded access to capital and mentorship, and fostered an enabling environment for startups to grow and scale across sectors and geographies. India's startup ecosystem has witnessed unprecedented expansion during this period, with more than two lakh startups recognised across the country. These enterprises have become significant drivers of employment generation, innovation-led economic growth and the strengthening of domestic value chains in diverse sectors. As India advances towards a 7.3 trillion dollar economy by 2030 and the broader vision of Viksit Bharat 2047, startups are poised to remain central to the country's development trajectory serving both as catalysts of growth and as enduring symbols of India's future-ready, innovation-led economic model. With Dipendra Kumar, Saklen Akhtar for Akashvani News, Delhi.***

**CB/SAKLEN/MAIL/0342**

**SHUKLA MP-I**
**16.01.2026**

**PM-NEW TRAINS**

Prime Minister Narendra Modi will flag off several new trains including the newly designed Vande Bharat Sleeper express connecting Howrah, West Bengal and Kamakhya in Assam tomorrow. Other trains to be flagged off include New Jalpaiguri-Nagercoil Amrit Bharat Express, New Jalpaiguri-Tiruchirappalli Amrit Bharat Express, Alipurduar-SMBT Bengaluru Amrit Bharat Express, Alipurduar-Mumbai (Panvel) Amrit Bharat Express, Radhikapur-SMBT Bengaluru Mail Express and the Balurghat-SMBT Bengaluru Mail Express. This will improve passenger connectivity between West Bengal, Assam, Bihar, Odisha, Andhra Pradesh, Karnataka, Tamil Nadu, Maharashtra, Uttar Pradesh, and Madhya Pradesh.

On Sunday, Prime Minister will flag off Howrah-Anand Vihar Terminal Amrit Bharat Express, Sealdah-Varanasi Amrit Bharat Express and Santragachi-Tambaram Amrit Bharat Express. With the launch of these trains, passengers will be able to reach their destinations in less time.

These initiatives will also support commerce, tourism, and socio-economic development in districts such as Kamrup Metropolitan and Bongaigaon in Assam, and Cooch Behar, Jalpaiguri, Malda, Murshidabad, Purba Bardhaman, Hooghly, and Howrah in West Bengal.

**CB/KALYAN LAHA/KOLKATA/MAIL/0411**

**NEELAM :: SUSHMAA DP-I**

**15.01.2026**

**EVE. PUNJAB PRESIDENT**

President Draupdi Murmu has advised students to remember that education is not merely a means of livelihood, it is also a means of serving society and the nation. She said the students owe a debt to the society which has contributed to their education. Making efforts to uplift those who have been left behind in the development journey can be one of the ways of paying ones debts. She was addressing the **50th** Convocation of the Guru Nanak Dev University in Amritsar, today.

The President said that after completing formal education, students will join various sectors or start their own ventures. They need to focus on some qualities that are equally essential and helpful for progress in every field. These are continuous desire and inclination to learn, firm adherence to moral values, integrity, and honesty, even in adverse and difficult circumstances. They are required to embrace the change and learn not only for individual gain, but also for the greater good of society and the nation.

The President who honoured some top graduates, mostly women, during the convocation, appreciated the university for following Guru Nanak Dev Ji's teachings that women should be given equal rights in society. She stated that it is in the interest of society and the nation that women have opportunities to move forward with full confidence, and everyone should strive for this.

**RAJESH BALI/AMRITSAR/MAIL/1403 HRS.**

**GAURAV :: HC EP-I**

**15.01.2026**

**VP TN VISIT**

Vice President C.P.Radhakrishnan has said that India is moving towards Viksit Bharat with a focus on providing advanced health care to all citizens. Inaugurating new medical facilities at Kovai medical Centre and Hospital at Coimbatore this evening, he said that the Modi Government's scheme like Ayushman Bharat and setting up of medical colleges in every district was a dream come true for ordinary students to take up medical studies. Giving a comparative statistics, he said that before 2014, 37 thousand Crore rupees was allocated for Health but now the allocation is 98 thousand Crore rupees. He said that the Government has approved 1.6 lakh health and wellness Centres in the Country so that people suffering from diabetes, blood pressure and hypertension can benefit from them. He said that the seats from MBBS have doubled and today one lakh 20 thousand students undergo medical graduation and the number of PG seats have been increased to over 70 thousand.

**<><>Joy/Chennai/ MAIL/2019 HRS**

**SHUKLA MP-I 16.01.2026**

**MANOHAR LAL-ELECTRICITY SUMMIT**

Union Power Minister Manohar Lal has said that India has more than doubled its installed power generation capacity from 249 gigawatt in 2014 to over 510 gigawatt in 2025. Addressing the curtain raiser of the Bharat Electricity Summit 2026 in New Delhi, the Minister said that India has entered a new era of energy abundance defined by reliability, accessibility and resilience. He mentioned that India is now the world’s third-largest producer and consumer of electricity. Highlighting clean energy progress, he said non-fossil fuel capacity of the country has increased from 32 per cent in 2014 to 52 per cent in 2025, placing India among global leaders in

energy transition.

Bharat Electricity Summit 2026, a global conference-cum-exhibition for the power and electricity sector, will be held from 19th to 22nd of March at Yashobhoomi, New Delhi. The four-day event will bring together policymakers, industry leaders, investors and experts to discuss the entire electricity value chain. The Power Minister mentioned the Summit will connect India's local strengths with a global vision to shape a sustainable power future.

**CB/PRIYA/0443**

**GAURAV :: HC EP-I**

**15.01.2026**

**RAJNATH RAJASTHAN**

The Defence Minister Rajnath Singh has said that several reforms have been implemented to modernise the forces, and that such changes in a large organisation are challenging but essential. He said that India is moving ahead with a clear roadmap to build one of the world's strongest armed forces by 2047. Mr. Singh was addressing at the Shaurya Diwas programme at Jaipur's Sawai Mansingh Stadium, expressing gratitude to the Indian Army for its unwavering service to the nation. Highlighting the global security environment, he stressed the need for modern, well-coordinated and technology-driven forces.

**(S/b- Rajnath Singh)**

He stated that Operation Sindoor is still underway and emphasised that India's efforts to secure peace will continue until the mindset of terrorism is completely eliminated. The Minister said that an Indian soldier is both a warrior and a thinker, who dedicates his entire life to the service of the nation. For a soldier, duty is like a sacred offering, he noted, adding that the fruits of a soldier's actions are not personal but benefit the entire country. He urged citizens, especially the youth, to learn the spirit of selfless service from the armed forces.

**(S/B- Rajnath Singh)**

He remarked that preparedness for war is a daily discipline for the forces, where soldiers are trained in teamwork and collective responsibility. He said that the Indian Army stands as a shining example of unity in diversity, having played a significant role in strengthening the nation's social fabric. The Defence Minister added that the deep trust between

citizens and the Army is its greatest strength. The Minister said that caring for soldiers' families is a national responsibility. Thousands of people attended the Shaurya Diwas event, which showcased the Army's discipline, valour and rich traditions.

**<><>Dr Jitendra Dwivedi, Jaipur, MAIL, 1939 HRS**

**S N DAS NP-II**
**15.01.2026**

**IMF - INDIA GLOBAL ECONOMY**

The International Monetary Fund (IMF) has said that India is a major growth engine for the global economy. The IMF noted that India's economic growth in the third quarter was stronger than expected.

Addressing to the reporters at a news conference, Director of the IMF's Communications Department, Julie Kozack said, India's growth remains robust and is largely driven by strong domestic consumption. The IMF had earlier projected India's growth at 6.6 percent for the 2025-26 fiscal year.

She added that the better-than-expected recent performance increases the chances of the IMF upgrading its growth forecast for India.

**(BYTE- Julie Kozack)**
**https://x.com/ians_india/status/2011866451599376460?s=20**

The revised projections will be released in the IMF's World Economic Outlook update next week.

Overall, the IMF remains positive about India's economy and highlighted its important role in supporting global economic growth amid global uncertainty.<>

**<><>MAYUR/NET/0145 HRS**

**SHUKLA MP-I 16.01.2026**

**INDIA - ISRAEL DECLARATION**

India and Israel have signed a Joint Ministerial Declaration of Intent to strengthen collaboration in the fisheries and aquaculture sectors. The declaration was signed during the Second Global Summit on Blue Food Security: Sea the Future 2026, held in Israel. In a statement, the Ministry of Fisheries, Animal Husbandry and Dairying said that the declaration focuses on joint research and development in advanced aquaculture technologies, responsible fishing practices and capacity building. It further

said that the cooperation includes genetic improvement programs, mariculture including seaweed cultivation, and water management in aquaculture through Israeli water-saving technologies. The Ministry also informed that the declaration emphasizes the exchange and support of start-ups in fisheries and aquaculture and aims to strengthen cooperation in advancing the Blue Economy.

The three day Global Summit concluded yesterday in Eilat, Israel. Union Minister of Fisheries, Animal Husbandry and Dairying Rajiv Ranjan Singh, represented the Indian delegation. The visit marked a significant step in further strengthening bilateral cooperation between India and Israel in the fisheries and aquaculture sector.

**CB/VISHNU/DRISHTI/0440**

**SHUKLA MP-II 16.01.2026**

**TRAVEL ADVISORY - ISRAEL**

Embassy of India in Tel Aviv has advised Indian nationals to avoid all non-essential travel to Israel, in view of the prevailing situation in the region. Moreover, the Embassy also advised all Indian nationals currently in Israel to remain vigilant and strictly adhere to the safety guidelines and protocols issued by the Israeli authorities and the Home Front Command. In case of any emergency, Indian nationals can contact the Indian Embassy's 24x7 helpline numbers: **+972-54-7520711** and **+972-54-3278392,** or they can also e-mail at **cons1.telaviv@mea.gov.in**.

**CHIRAG/INDIA IN ISRAEL/0448**

**SHUKLA MP-II 16.01.2026**

**CRICKET - WPL**

In Women's Premier League (WPL) Cricket, UP Warriorz registered a comfortable 7-wicket win over Mumbai Indians at the Dr DY Patil Sports Academy in Navi Mumbai last night. With this win, the UP Warriorz ended their losing streak in the tournament. After being invited to bat first, Mumbai Indians scored 161 for 5 in stipulated 20 overs, with Nat Sciver-Brunt scoring highest 65 runs. In response, UP Warriorz comfortably chased the target with 11 balls remaining and 7 wickets in hand. Harleen Deol's unbeaten 64 off just 39 deliveries made the chase easy for the Warriorz. Harleen was also adjudged Player of the Match.

In today's fixture, Gujarat Giants will take on table-toppers Royal Challengers Bengaluru in Navi Mumbai. The match will begin at 7:30 PM.

**CHIRAG/NET/03450**

**GAURAV EP-I 15.01.2026**

**EVE IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for dense to very dense fog conditions over Haryana, Chandigarh, Delhi, Punjab, Uttar Pradesh and Uttarakhand for the next three to four days. The Met Department also predicted Dense Fog over Assam, Meghalaya, Bihar, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, West Bengal and Sikkim till 19th of this month. IMD further said that cold wave conditions will prevail over Himachal Pradesh, Punjab, Uttarakhand and Odisha for the next two days.

**<><>ISHANI/DRISHTI/1924 HRS**